ఎమ్మెల్యే శంకర్‌ను బర్తరఫ్ చేయాలి

ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వెలమ కులస్తులు

కృష్ణకాలనీ, డిసెంబర్ 7: షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని వెలమ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మను తన్నుతూ, చెప్పులతో కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ వెలమ కులస్తులపై అహంకారంతో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలోని వెలమ ఎమ్మెల్యేలు షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌తో అసెంబ్లీలో బహిరంగ క్షమాపణ చెప్పించాలని, లేకుంటే రాష్ట్రంలోని వెలమ కులస్తులమంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు మొకిరాల తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌లు పుల్లూరి బాబురావు, అయిలినేని నవీన్‌కుమార్‌రావు, కార్యవర్గ సభ్యుడు పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, సంఘం నాయకులు యాదగిరిరావు, ఎంపీపీ మలహల్‌రావు, రవీందర్ రావు, లింగంపల్లి ప్రసాద్ రావు, నడిపల్లి మధుసూదన్ రావు, కొడవటంచ ఆలయ మాజీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ తీగెల అశోక్ రావు, వీరమనేని సుధాకర్‌రావు, కొలుగూరి సంజీవరావు పాల్గొన్నారు.

కేటీపీపీ ఎదుట నిరసన

గణపురం : వెలమ సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం వెలమ ఉద్యోగులు శనివారం కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట ఆందోళన, నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ వెలమ కులస్తులపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే వెనక్కు తీసుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పొనగంటి శ్రీపాల్‌రావు, గుజ్జ వేణుగోపాల్ రావు, పోలసాని రవీందర్‌రావు, రాసమడుగు లక్ష్మణ్‌రావు, లింగంపల్లి రాజేశ్వర్‌రావు, అజయ్, వీరమనేని నర్సింగ రావు, రాసమడుగు దేవేందర్‌రావు, పేరాల సురేందర్‌రావు, సాకేత్, పొనగంటి తిరుపతిరావు, ఓరుగంటి మాధవ రావు, గుజ్జ జలపతిరావు, ఎర్రబెల్లి సుధాకర్‌రావు, సంపెల్లి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఆటో కార్మికుల డిమాండ్
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ర్యాలీలు

ములుగు రూరల్ : మల్లంపల్లిలో నిరసనలో ఆటోడ్రైవర్లు

కృష్ణకాలనీ: భూపాలపల్లిలో బంద్‌లో పాల్గొన్న ఆటో కార్మికులు

ములుగు రూరల్, డిసెంబర్ 7: ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటోకార్మికులు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఆటోల బంద్ చేపట్టారు. ర్యాలీలు తీసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ములుగు జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ఆటోల బంద్ నిర్వహించి, డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ప్రభుత్వ దవాఖాన మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గట్ల వీరస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా ఆటోకార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి ఆటో కార్మికుల జీవితాలను దెబ్బకొట్టిందన్నారు. రాష్ట్రంలో 60మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటోడ్రైవర్ల కోసం రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు నెలకు రూ.15వేలు అందించాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆటోడ్రైవర్లకు ఫిట్‌నెస్ టాక్స్ ఎత్తేశారని గుర్తుచేశారు. ఆటోడ్రైవర్లకు బీఆర్ఎస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు కోగిల మహేశ్ మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈనెల 9వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాల్లో సీఎం ఆటోడ్రైవర్ల విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ జేఏసీ నాయకులు జహీర్ హమ్మద్, నరేశ్, వీరస్వామి, భద్రయ్య, బాబన్న, సంజీవ్, మల్లేశ్, తిరుపతి, రవి, రమేశ్, సీతారామ్, సంపత్, సాయిలు, ఓంప్రకాశ్, జలేందర్ పాల్గొన్నారు. కాగా, మల్లంపల్లిలో చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు ఆటోల బంద్ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు కోయిల శ్రీనివాస్, పాలబిందెల చిరంజీవి, మహ్మద్ ఆఫ్రిదీ, రాపర్తి అనిల్, కస్తురోజు మురళి, ఎంపెల్లి ఎల్లయ్య, ఏరోత్ సురేశ్, బొట్ల నరేశ్, బొట్ల రవి, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ షఫీ, అన్వర్, రెంటాల మున్న, మహమ్మద్ అక్బర్, గుర్రం శ్రీను, జీబు రవి పాల్గొన్నారు.

జయశంకర్ జిల్లాలో..

కృష్ణకాలనీ/ కాటారం/ మహదేవపూర్/గణపురం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎక్స్ రోడ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు వంశీ, అంజన్న, రఘురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు. కాటారం మండలంలోని ఆటోడ్రైవర్లు, ఓనర్లు బంద్‌లో పాల్గొని తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. మహదేవపూర్ మండలంలోని ఆటోడ్రైవర్లు, ఓనర్లు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల జేఏసీ అధ్యక్షుడు ఎస్‌కే తాజ్‌సేన్ మాట్లాడారు. మహదేవపూర్ అధ్యక్షుడు అక్రమ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు షైబొద్దీన్, కోశాధికారి రాము పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలో కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు రామగిరి సంపత్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఆటో యూనియన్ నాయకులు మోష, గోపి, రమణ, రమేశ్, జానయ్య, అజయ్, శంకర్, లక్ష్మణస్వామి, గండి స్వామి, సుధాకర్, కొమురయ్య, సంపత్, ఐలయ్య పాల్గొన్నారు. చెల్పూర్‌లో న్యూ కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు దొగ్గెల సుధాకర్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు పెరుక రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్, కోశాధికారి జూకంటి దేవేందర్, కమిటీ సభ్యులు ఆరెపల్లి నరేశ్, ఎండీ ఫక్రుద్దీన్, పెరక సునీల్, అల్లూరి అభినయ్, అల్లూరి బన్నీ, ఎండీ రషీద్, బొడిగ ప్రసాద్, ప్రతాప్, కుమార్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

కృష్ణకాలనీ, డిసెంబరు 7: మాదిగలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల జనాభా ప్రకారం విభజన చేసి ఏ జిల్లాలో ఎంతమంది మాదిగలు ఉన్నారనే దాని ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఎస్సీల్లో 52 కులాలకు న్యాయం జరిగేలా వర్గీకరణ అమలు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో వర్గీకరణ సభ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. నాయకులు మైస ఉపేందర్, వీరేందర్, కిషోర్, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

ములుగు రూరల్, డిసెంబర్ 7: మండలంలోని రాయినిగూడెంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పెసా కమిటీ జిల్లా కార్యదర్శి, నిరుద్యోగ యువకులు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 200మందికి పైగా నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణకాలనీ, డిసెంబర్ 7: భూపాలపల్లి, జంగేడు, చెల్పూర్, గుడాడ్‌పల్లి, పెద్దాపూర్, కొండాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీ ఎన్‌పీడీసీఎల్ భూపాలపల్లి డివిజనల్ ఇంజినీర్ పాపిరెడ్డి శనివారం తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధి చెల్పూర్ 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు ఉన్నందున ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ములుగు రూరల్, డిసెంబర్ 7: ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. 9వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతామని తెలిపారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి సోమడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడ్యా, అసోసియేషన్ సభ్యులు ఫెరోజ్, నాంపల్లి చిరంజీవి, ప్రవీణ్, రమేశ్, సుబ్బారెడ్డి, అనిత, తిరుమల ఉన్నారు.

రోడ్డుకు అడ్డంగా గుంత

ఇబ్బందులు పడుతున్నామని సోషల్ మీడియాలో సర్వాపురం వాసి పోస్ట్

రోడ్డుకు అడ్డంగా తవ్వుతున్న జేసీబీ

ములుగు రూరల్, డిసెంబర్ 7: మండలంలోని కాసిందేవిపేట నుంచి సర్వాపురం వరకు బీటీ రోడ్డు పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పంచోత్కులపల్లి సమీపంలో రోడ్డుకు అడ్డంగా జేసీబీతో తవ్వించగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని సర్వాపురానికి చెందిన ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. రోడ్డు పక్క నుంచి తాత్కాలికంగా రోడ్డు వేయాలని కాంట్రాక్టర్‌కు చెప్పినా వినిపించుకోవడం లేదని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నాడు. దీనివల్ల ఎమర్జెన్సీ సమయాల్లో రవాణా పరంగా ఇబ్బందులు ఎదురైతే ఎలా? అని ప్రశ్నించాడు. ఇప్పటికైనా అధికారులు పనులను పర్యవేక్షించాలని కోరాడు.

పరిపూర్ణ ఓటరు జాబితా తయారు చేయండి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7: పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలని ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషామస్రత్ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో పలు అంశాలపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మతో కలిసి అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓటరు నమోదు, మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

సీపీ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేత

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, డిసెంబర్ 7: అవినీతి నిరోధక వారోత్సవాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని గట్టు అనామిక ప్రథమ స్థానం, భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని ఎస్.మనుశ్రీ ద్వితీయ స్థానం, ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సాధన హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఎం.శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

వరద బాధితులకు 300 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఏటూరునాగారం, డిసెంబర్ 7: మండలంలోని కొండాయిలో వరద బాధితులకు 300 కుటుంబాలకు 5గుంటల చొప్పున భూమి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలో శనివారం పెసా గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ నేతృత్వంలో బీడీ శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. మాజీ సర్పంచ్ కాకా వెంకటేశ్వర్లు, ఆలం జగపతి, దబ్బగట్ల రాజారం, ఎఫ్‌బీవో ఆలం రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సై చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటాపురం సీఐ బండారు కుమార్

వాజేడులో ఎస్సై సంతాప సభ

వాజేడు, డిసెంబర్ 7 : మండలంలోని రిసార్ట్స్‌లో ఈనెల 2వ తేదీన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న ఎస్సై రుద్రారపు హరీశ్ సంతాపసభ మండల కేంద్రంలో శనివారం జరిగింది. వెంకటాపురం సీఐ బండారు కుమార్ హాజరై ఎస్సై హరీశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎస్సై హరీశ్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు

మాట్లాడుతున్న న్యాయమూర్తి నారాయణబాబు

కృష్ణ కాలనీ, డిసెంబర్ 7: ఈనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణ బాబు అన్నారు. శనివారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ద్వేషభావాను తగ్గించి రాజీమార్గాన్ని అలవాటు చేయాలన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని తెలియజేయాలని, దీంతో వారి డబ్బు దుర్వినియోగం కాదని చెప్పారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి అఖిల, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

ములుగు రూరల్, డిసెంబర్ 7: వ్యాధి నిరోధక టీకాలపై వైద్యులు, సిబ్బందికి డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు శనివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ లెక్చర్ హాల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు సరైన కాలంలో టీకాలు ఇచ్చి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని ఉప కేంద్రాలు నిర్దిష్టమైన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారుచేసి, టీకాలు ఇచ్చే ప్రదేశాలను ఎంపిక చేయాలన్నారు. టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పలు వ్యాధులకు ఇచ్చే టీకాల నిల్వ, నిర్వహణ, రిపోర్టుల తయారీపై రాష్ట్ర వైద్యులు శిక్షణ ఇచ్చారు. జిల్లా శిశు ఆరోగ్య, వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ రణధీర్, జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి పవన్‌కుమార్, ఇన్‌చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు పాల్గొన్నారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఆయా ఉద్యోగులు మాట్లాడుతూ 18 ఏళ్లుగా సేవలం దిస్తున్నా తమ ఉద్యోగులకు భద్రత లేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రేగూరి సుభాకర్‌రెడ్డి, కుసునపు కిరణ్‌కుమార్, టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెండెం మధుసూదన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కుర్రె ప్రవీణ్, రమేశ్ నాయక్, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, పలు సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు విజయపాల్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, కృష్ణ, గణేశ్ పాల్గొన్నారు.

బోర్లగూడెం హైస్కూల్‌గా అప్‌గ్రేడ్

మహాముత్తారం, డిసెంబర్ 7: మండలంలోని బోర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2022-23లో ఎనిమిదో తరగతి, 2023-24లో 9వ తరగతి, 2024-25 సంవత్సరానికి పదో తరగతి నిర్వహణకు అనుమతి ఇచ్చారు. హైస్కూల్ అప్‌గ్రేడ్ కోసం కృషిచేసిన నాటి హెచ్ఎం జాటోత్ రాంసింగ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

ములుగు రూరల్, డిసెంబర్ 7: దళితబంధు రెండో విడుత నిధులు విడుదల చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్, కోఆర్డినేటర్ మడికొండ రమేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద సమావేశం నిర్వహించి మాట్లాడారు. దళితబంధు రెండో విడుత నిధులను విడుదల చేయడంతోపాటు అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలన్నారు. రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, నాయకులు, లబ్ధిదారులు దాసరి రమేశ్, జన్నారపు శ్రీనివాస్, గరిగె నర్సింగరావు, తగరు అశోక్, మాదరి రాంబాబు, కుమ్మరి చంద్రబాబు, జయరాజు, దశరథం, చింత రాజు, పసుల కార్తీక్, ఇనుముల రమేశ్ పాల్గొన్నారు.

మన సంస్కృతిని అవమానించడమే

గీతా బాయి

మహదేవపూర్, డిసెంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహ నమూన చిత్రంలో బతుకమ్మ లేకపోవడం తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ఘోర అవమానమని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ లేకపోవడం వల్ల తెలంగాణ తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. మార్పు అంటే ఇదేనా అని నిలదీశారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

మొగుళ్లపల్లి, డిసెంబర్ 7: మండలంలోని మొట్లపల్లిలో జన్నే లచ్చమ్మ(80) పాముకాటు వేయగా మృతిచెందింది. రోజు మాదిరిగానే తన నివాసంలో నిద్రిస్తుండగా శుక్రవారం రాత్రి పాముకాటు వేయగా ఒక్కసారిగా లేచి అరిచింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం చిట్యాల సామాజిక ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం పరకాల సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కొడుకు సమ్మయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బీ అశోక్ తెలిపారు.

హాస్టల్ భవనాలను త్వరగా పూర్తి చేయాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 7: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ బాలురు, బాలికల వసతిగృహాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్స్ భవన నిర్మాణ పనులను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వసతిగృహాలకు సొంత భవనాలు లేక బీసీ బాలబాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, రఘు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Urgently Required Junior lecturers for Biology and Physics and male warden for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474.
NTW-326564

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

SKY ASSOCIATES- WANTED

★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-000

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

WANTED

★ **Wanted** Assistant Doctors, Accountants, Front office Executive, Insurance Executives CCTV manager, supervisor House keeping Security officer, Lift Boys for a reputed Hospthal Cont: **7337222112, 7337313271**.
NTW-14629.

WANTED

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

★ **Wanted** senior Business Development manager with Hospital Experience for a Reputed hospital, cont: **9347483888**.
NTW-14917

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సంబురాల పేరుతో మరోసారి మోసం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో తాడిచర్లలో నిరసన

తాడిచర్లలో మాట్లాడుతున్న పుట్ట మధు

మల్హర్, డిసెంబర్ 7: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్నీ చేశామంటూ మరోసారి సంబురాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం మండలంలో తాడిచర్లలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రజలకు మేలు చేయకుండా గొప్పలు చెప్పుకోవడానికే పరిమితమైందన్నారు. ఎన్నికల సమయంలో 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు సుంకు రాము, మల్క రాజేశ్వరావు, నాయకులు తాజ్‌విద్దిన్, కోట రవి, మధు, యాదగిరి రావు, సుంకరి సత్యనారాయణ, మల్లేశ్, అయూబ్‌ఖాన్, గుమ్మడి రవి, సిద్దుల ఓదెలు, సాంబయ్య, సత్యనారాయణ, సది, శ్రీశైలం, రాజేందర్, రాజయ్య, అజ్మీరా సమ్మయ్య, బాలజీ, సతీష్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను కాంగ్రెస్ గుర్తించలే..

కాటారం: అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు గుర్తించినా కాంగ్రెస్ గుర్తించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దళితబంధు ధర్మయుద్ధం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి అదే రాజ్యాంగానికి రాహుల్‌గాంధీ చేత పట్టుకొని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క దళిత కుటుంబానికి కూడా మేలు జరగలేదన్నారు. కేసీఆర్ సర్కార్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆర్థిక బలోపేతానికి దళితబంధు, బీసీ బంధు పథకాలు అమలు చేశారని తెలిపారు. అర్హులందరికీ దళితబంధు పథకం అమలు చేయకుంటే సెక్రటేరియేట్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయిస్తామని మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్, దళితబంధు సాధన సమితి నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, మండలంలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పరామర్శించారు. దుబ్బపల్లిలో మట్కారి శివదర్శన్ పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. ధర్మసాగర్, ఒడిపిలవంచలో ఇటీవల మృతిచెందిన తోట వెంకటమ్మ, కొరవేణి చిలుకమ్మ, ఆరెల్లి రుక్కమ్మ కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, నరివేద్ది శ్రీనివాస్, కొండగొర్ల వెంకటస్వామి, బాసాని రవి, జిల్లెల్ల శంకర్, కొండపర్తి రవి, గాజుల విక్రమ్, రాజు, నర్సయ్య, చిట్యాల సమ్మయ్య, తోట శ్రీనివాస్, మధుకర్, కందికొండ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్
- విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ
- జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాల్లో 7వ రోజు జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ (శాంతినికేతన్) పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ రాహుల్‌శర్మ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, డీఈఓ రాజేందర్‌తో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదవాలన్నారు. వారం రోజుల్లో వసతి గృహాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ, వేడినీళ్ల సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ సైన్స్‌ఫేర్‌లో 57 ఇన్‌స్పైర్ ఎగ్జిబిట్లు, 300కు పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించినట్లు తెలిపారు. విద్యార్థులు చేసిన ఎగ్జిబిట్లను తిలకించారు. డీఈవో రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపోని భోజనం

జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించడంలో అధికారులు విఫలమయ్యారు. వండిన ఆహారం సరిపోక విద్యార్థులు ఆకలితో అలమటించారు. ఖాళీ ప్లేట్లు పట్టుకొని రెండు గంటలపాటు ఆహారం కోసం వేచి చూశారు. కొందరు ఇంటిదారి పట్టారు. దీన్ని గ్రహించి అధికారులు మళ్లీ ఆహారం వండి 3గంటలకు వడ్డించారు.

ప్రజా విజయోత్సవ సభలు

చిట్యాల/ టేకుమట్ల: పలుచోట్ల ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలు జరిగాయి. చిట్యాల మండల కేంద్రంలో శనివారం డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌తో హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. చిట్యాల సివిల్ దవాఖానాలో మెరుగైన వైద్యాన్ని అందిస్తామన్నారు. ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, రామ్ నర్సింహారెడ్డి, టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఏపీఎం మంజుల, పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కటంగూరి రామ్‌నర్సింహారెడ్డి, కత్తి వెంకటస్వామిగౌడ్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఏపీఎం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య, నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్, సంపత్, చిరంజీవి, శేఖర్, నరేశ్, శ్రీకాంత్, యశ్వంత్, అనిల్ పాల్గొన్నారు.

నాపాక ఆలయ భూమికి హద్దుల ఏర్పాటు

చిట్యాల, డిసెంబర్ 7 : నైన్‌పాక గ్రామ నాపాక ఆలయ భూమికి దేవాదాయశాఖ అధికారులు శనివారం హద్దులు కేటాయించారు. నాపాక శ్రీలక్ష్మీనరసింహ ఆలయ భూమి ఆక్రమణకు గురవుతోందని స్థానికులు, ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు సర్వేనంబర్ 401లో 2.18 ఎకరాలను సర్వే చేసి హద్దులు నిర్ణయించినట్లు పరకాల డివిజన్ పరిశీలకురాలు నందనం కవిత తెలిపారు. దేవాదాయశాఖ సర్వేయర్ పసునూరి అనిల్, దేవాలయ అర్చకుడు ప్రభాకర్, ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య, బాబు గడ్డయ్య, నక్క భాస్కర్, మారెళ్ల దేవేందర్, తొట్ల ఐలయ్య, కావటి కొమరయ్య రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఓసీ-3 కోసం భూమి పరిశీలన

గణపురం, డిసెంబర్ 7: సింగరేణి ఓసీ-3 ప్రాజెక్టు కోసం భూసేకరణ కోసం ధర్మారావుపేట శివారులోని షాలకుంట పారకం కింద 38.05 గుంటలు, కొండపల్లిలో 26.22 గుంటల భూమిని ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. త్వరలో నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ ఎం.సత్యనారాయణస్వామి, సింగరేణి అధికారులు గణేశ్‌జాదవ్, సర్వేయర్ నిరంజన్, ఆర్ఐ దేవేందర్, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ పాల్గొన్నారు.

నేటి పరీక్షలు వాయిదా

కృష్ణకాలనీ, డిసెంబర్ 7: జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే స్టేనో టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగాల పరీక్షలు వాయిదా వేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి నిర్వహించే తేదీలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.